# హోషేయ 9వ అధ్యాయము

1 ఇశ్రాయేలూ, అన్యజనులు సంతోషించునట్లు నీవు సంభ్రమపడి సంతోషింపవద్దు; నీవు నీ దేవుని విసర్జించి
వ్యభిచ రించితివి, నీ కళ్లములన్నిటి మీద నున్న ధాన్యమును బట్టి నీవు పడుపుకూలిని ఆశించితివి. 2। కళ్లములుగాని
గానుగలు గాని వారికి ఆహారము నియ్యవు; క్రొత్త ద్రాక్షారసము లేకపోవును. 3 ఎఫ్రాయి మీయులు ఐగుప్తునకు
మరలుదురు, అష్షూరు దేశములో వారు అపవిత్రమైన వాటిని తిందురు, యెహోవా దేశములో వారు నివసింపకూడదు.
4 యెహోవాకు ద్రాక్షారస పానార్పణమును వారర్పింపరు; వారర్పించు బలులయందు ఆయన కిష్టములేదు,
వారు ఆహారముగా పుచ్చుకొనునది ప్రలాపము చేయువారి ఆహామువలె నగును, దాని భుజించువారందరు
అపవిత్రులగుదురు; తమ ఆహారము తమకే సరిపడును గాని అది యెహోవా మందిరములోనికి రాదు. 5 నియామక
దినములలోను యెహోవా పండుగదినముల లోను మీరేమి చేతురు? 6 లయము సంభవించినందున జనులు
వెళ్లిపోయి యున్నారు; ఐగుప్తుదేశము వారికి కూడు స్థలముగా ఉండును; నొపు పట్టణమువారికి శ్మశానభూమిగా
నుండును; వెండిమయమైన వారి ప్రియవస్తువులను దురదగొండ్లు ఆవరించును; ముండ్లకంప వారి నివాసస్థలములో
పెరుగును. 7 శిక్షా దినములు వచ్చేయున్నవి; ప్రతికార దినములు వచ్చేయున్నవి; తాము చేసిన విస్తారమైన దోషమును
తాము చూపిన విశేషమైన పగను ఎరిగినవారై తమ ప్రవక్తలు అవివేకులనియు, దురాత్మ ననుసరించిన వారు
వెఱ్ఱివారనియు ఇశ్రాయేలువారు తెలిసికొందురు. 8 ఎఫ్రాయిము నా దేవునియొద్ద నుండి వచ్చు దర్శనములను
కనిపెట్టును; ప్రవక్తలు తమ చర్యయంతటిలోను వేటకాని వలవంటివారైయున్నారు; వారు దేవుని మందిరములో
శత్రువులుగా ఉన్నారు. 9 గిబియాలో చెడుకార్యములు జరిగిన నాడు జనులు దుర్మార్గులైనట్లు వారు బహు దుర్మార్గులైరి;
యెహోవా వారి దోషమును జ్ఞాపకము చేసికొనుచున్నాడు, వారి పాపములకై ఆయన వారికి శిక్ష విధించును. 10
అరణ్యములో ద్రాక్షపండ్లు దొరికినట్లు ఇశ్రాయేలువారు నాకు దొరికిరి; చిగురుపెట్టు కాలమందు అంజూరపు
చెట్టుమీద తొలి ఫలము దొరికినట్లు మీ పితరులు నాకు దొరికిరి. అయితే వారు బయల్పెయోరు నొద్దకు వచ్చి
ఆ లజ్జాకరమైన దేవతకు తమ్మును తాము అప్పగించుకొనిరి; తాము మోహించినదానివలెనే వారు హేయులైరి. 11
ఎఫ్రాయిము యొక్క కీర్తి పక్షివలె ఎగిరిపోవును; జననమైనను, గర్భముతో ఉండుటయైనను, గర్భము
ధరించుటయైనను వారికుండదు. 12 వారు తమ పిల్లలను పెంచినను వారికి ఎవరును లేకుండ అందమైన స్థలములో
వారిని పుత్రహీనులుగా చేసెదను; నేను వారిని విడిచిపెట్టగా వారికి శ్రమ కలుగును. 13 లోయలో స్థాపింపబడిన
తూరువంటి స్థానముగా నుండుటకై నేను ఎఫ్రాయిమును ఏర్పరచుకొంటిని; అయితే నరహంతకుల కప్పగించుటకై
అది దాని పిల్లలను బయటికి తెచ్చును. 14 యెహోవా, వారికి ప్రతికారము చేయుము; వారికి నీవేమి ప్రతికారము
చేయుదువు? వారి స్త్రీలను గొడ్రాండ్రుగాను ఎండు రొమ్ములుగల వారినిగాను చేయుము. 15 వారి చెడుతనమంతయు
గిల్గాలులో కనబడుచున్నది; అచ్చటనే నేను వారికి విరోధినైతిని, వారి దుష్టక్రియలను బట్టి వారినికను ప్రేమింపక
నా మందిరములోనుండి వారిని వెలివేతును; వారి యధిపతులందరును తిరుగుబాటు చేయువారు. 16 ఎఫ్రాయిము
మొత్తబడెను, వారి వేరు ఎండిపోయెను, వారు ఫలమియ్యరు. వారు పిల్లలు కనినను వారి గర్భనిధిలో నుండి
వచ్చు సొత్తును నేను నాశనము చేసెదను. 17 వారు నా దేవుని మాటల నాలకించలేదు గనుక ఆయన వారిని
విసర్జించెను. వారు దేశము విడిచి అన్యజనులలో తిరుగుదురు.

# Hosea 9

*The distress to come upon Israel.*

1Rejoice not, O Israel, for joy, as other people: for thou hast gone a whoring from thy God, thou hast loved a reward upon every cornfloor.

2The floor and the winepress shall not feed them, and the new wine shall fail in her.

3They shall not dwell in the LORD’s land; but Ephraim shall return to Egypt, and they shall eat unclean things in Assyria.

4They shall not offer wine offerings to the LORD, neither shall they be pleasing unto him: their sacrifices shall be unto them as the bread of mourners; all that eat thereof shall be polluted: for their bread for their soul shall not come into the house of the LORD.

5What will ye do in the solemn day, and in the day of the feast of the LORD?

6For, lo, they are gone because of destruction: Egypt shall gather them up, Memphis shall bury them: the pleasant places for their silver, nettles shall possess them: thorns shall be in their tabernacles.

*The approach of the day of trouble.*

7The days of visitation are come, the days of recompence are come; Israel shall know it: the prophet is a fool, the spiritual man is mad, for the multitude of thine iniquity, and the great hatred.

8The watchman of Ephraim was with my God: but the prophet is a snare of a fowler in all his ways, and hatred in the house of his God.

9They have deeply corrupted themselves, as in the days of Gibeah: therefore he will remember their iniquity, he will visit their sins.

10I found Israel like grapes in the wilderness; I saw your fathers as the firstripe in the fig tree at her first time: but they went to Baalpeor, and separated themselves unto that shame; and their abominations were according as they loved.

*Judgments on Israel.*

11As for Ephraim, their glory shall fly away like a bird, from the birth, and from the womb, and from the conception.

12Though they bring up their children, yet will I bereave them, that there shall not be a man left: yea, woe also to them when I depart from them!

13Ephraim, as I saw Tyrus, is planted in a pleasant place: but Ephraim shall bring forth his children to the murderer.

14Give them, O LORD: what wilt thou give? give them a miscarrying womb and dry breasts.

15All their wickedness is in Gilgal: for there I hated them: for the wickedness of their doings I will
drive them out of mine house, I will love them no more: all their princes are revolters.

16Ephraim is smitten, their root is dried up, they shall bear no fruit: yea, though they bring forth, yet
will I slay even the beloved fruit of their womb.

17My God will cast them away, because they did not hearken unto him: and they shall be wanderers
among the nations.